స్పీకర్‌ను కలిసిన ప్రతినిధులు



స్పీకర్‌ను కలిసిన రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ప్రతినిధులు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు జీవన్ దాస్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వనం నర్సింహా మాదిగ, మాజీ అధ్యక్షులు టి.ఆర్ శ్రీరాములు, గోల్కొండ రాజు కుమార్, పంబాల రాజు, ప్రస్తుత అధ్యక్షుడు పచ్చ నర్సింగ్ రావు, కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం, కోశాధికారి రగడంపల్లి శ్రావణ్, జాన్‌పాల్, శంకర్‌రావు మాదిగ, ప్రీతమ్ రాజ్, చెన్నయ్య, బాబురావు, గొడుగు సంజీవ, పత్యారా రాజు, ప్రొఫెసర్ రవీందర్, ఉపేందర్, సుమన్, నాని, గౌతం, అనిల్ కుమార్, పి.జంగయ్య, శివ, ప్రసాద్, పెంటయ్య, వడ్లకొండ సురేశ్, ఆరంట్ల విశాల్, మనోజ్, బెంజమిన్, రమేశ్ గుంటి తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న కొండా సంగీతావిశ్వేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ సంగీతాగౌరీ శంకర్

అత్తాపూర్: రాంబాగ్‌లోని దుర్గామాత ఆలయంలో అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కొండా సంగీతావిశ్వేశ్వర్ రెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కమలానంద భారతి, వీరానంద స్వామి, శంకరానంద స్వామిలతో కలిసి ఆలయాల పరిరక్షణ, సనాతన ధర్మంపై జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో వానరసేనా రామిరెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకురాలు కొమ్మిరెడ్డి ఉమామహేశ్వరి రెడ్డి, అత్తాపూర్ కార్పొరేటర్ సంగీతాగౌరీ శంకర్, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో బాహాబాహి

- ఇరువర్గాల మధ్య విభేదాలు బహిర్గతం
- పరస్పర దాడులు, పోలీసులకు ఫిర్యాదు



పరస్పరం దాడులు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

మణికొండ: రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.జ్ఞానేశ్వర్ ఎమ్మెల్యే టికెట్‌ను ఆశించగా, ఆయనకు కాకుండా మణికొండ మున్సిపల్ చైర్మన్ కె. నరేందర్‌ముదిరాజ్‌కు అధిష్టానం టికెట్ కేటాయించింది. దాంతో జ్ఞానేశ్వర్ ఎన్నికలకు దూరంగా ఉన్నారు. అయితే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం నార్సింగిలోని కేవీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అందులో హిమాయత్‌సాగర్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అంజనేయులు చేసిన ప్రసంగం వివాదానికి కారణమైంది. కొందరు నాయకులు చేసిన కుట్రల వల్లే ఎమ్మెల్యేగా నరేందర్ గెలవలేకపోయారని, పార్టీకి ద్రోహం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సమావేశానికి హాజరైన జిల్లా స్థాయి నాయకులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను ఆయన కోరారు. సమావేశానికి దూరంగా ఉన్న ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌కు విషయం తెలిసి బండ్లగూడ వచ్చి మాట్లాడాలని అంజనేయులును పిలిచారు. దీంతో ఆయన అక్కడికి వెళ్లగా ఆంజనేయులు వాహనంపై జ్ఞానేశ్వర్ అనుచరులు దాడి చేయగా, ఇరు వర్గాల అనుచరులు బాహాబాహికి దిగారు. ఈ విషయం తెలుసుకుని నార్సింగి పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు.

ఫిర్యాదు చేశారు: హరికృష్ణారెడ్డి, సీఐ, నార్సింగి

కాంగ్రెస్ నాయకులు జ్ఞానేశ్వర్, ఆంజనేయులు వర్గీయులు పరస్పర దాడులు చేసుకున్నారు. బండ్లగూడలోని కాళీమందిర్ ఆలయం ముందే జరగడంతో ట్రాఫిక్ అంతరాయ కలిగి ప్రజలకు ఇబ్బంది కలిగింది. ఇరువురి ఫిర్యాదుతో సీసీ ఫుటేజీని పరిశీలించి కేసులు నమోదు చేసి విచారణ చేపడుతాం.

డిజిటల్ వస్తుసేవల వినియోగంపై అవగాహన

చార్మినార్: వినియోగదారులు లేకుండా వ్యాపార రంగాల అభివృద్ధి సాధ్యం కాదని, అందుకే నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉత్తమ వస్తుసేవలను అందించాలని బీఐఎస్ పూర్వ అధ్యక్షుడు ఏ.పీ.శాస్త్రి అన్నారు. ఈనెల 15న ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సిటీ కాలేజీ స్టాండర్డ్ క్లబ్, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ సంయుక్తంగా సదస్సు నిర్వహించాయి. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. టెక్నాలజీ సేవలు విస్తృతంగా పెరుగుతున్న నేపథ్యంలో 2024వ సంవత్సరానికి 'వినియోగదారుల కోసం న్యాయమైన, బాధ్యతాయుతమైన ఆర్టీఫిషియల్ ఇంటిలిజెన్స్'అనే నినాదాన్ని ఐక్యరాజ్య సమితి ప్రకటించిందన్నారు. స్టాండర్డ్ క్లబ్ మెంటర్ డా.వై.వాసుదేవ రెడ్డి సమన్వయం చేసిన ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగం అధ్యక్షుడు డా.రత్న ప్రభాకర్ మాట్లాడుతూ.. వినియోగదారుల హక్కుల గురించి అందరికీ అవగాహన ఉండాలన్నారు. అనంతరం నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలిచిన పూజ మీనా, కావ్య, జగదీష్, నాగు, ఉదయ్ కిరణ్, మురళీ కృష్ణ తదితర విద్యార్థులకు రూ.15 వేల నగదు బహుమతులను అందజేశారు.

సైనికుడిలా పని చేయాలి

- వికారాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి
- కార్యకర్తల సమావేశానికి హాజరు



సమావేశంలో మాట్లాడుతున్న వికారాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

మణికొండ: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు పోరాట పటిమతో సైనికుడిలా పనిచేయాలని వికారాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ పి.సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. నార్సింగి మున్సిపల్ అధ్యక్షుడు అశోక్‌యాదవ్ అధ్యక్షతన రాజేంద్రనగర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది. ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుండడం చూసే పార్టీలో చేరినట్లు తెలిపారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో పార్టీ తనకు అవకాశం ఇస్తే పోటీ చేసేందుకు సిద్ధగా ఉన్నానని స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను రాష్ట్ర ప్రభుత్వం తొలగిస్తుందని, రాబోయే రోజుల్లో ప్రతీ కార్యకర్తకు అండగా నిలుస్తామని భరోసానిచ్చారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేసి సీఎం రేవంత్ తన నిబద్ధతను చాటుకున్నారన్నారు. అలాంటి నాయకుడికి మరింత బలం చేకూరేలా రాబోయే ఎంపీ ఎన్నికల్లో అత్యధిక సీట్లలో పార్టీ అభ్యర్థులను గెలుపించుకుందామని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్‌ను ప్రశ్నించే అర్హత లేదు..

గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2018లో ఎన్నికైన 6 నెలల వరకు కనీసం కేబినెట్‌ను కూడా ఏర్పాటు చేయకుండా సీఎం, డిప్యూటీ సీఎంలే ఉన్నారని పాలన సాగించారని పరిగి ఎమ్మెల్యే టి. రాంమోహన్‌రెడ్డి గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న కేసీఆర్ కనీసం అసెంబ్లీకి కూడా వచ్చిన పాపాన పోలేదని, అలాంటి వారు కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే అర్హత లేదని మండిపడ్డారు. గతంలో రెండుసార్లు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చరిత్ర ఆ పార్టీదన్నారు. ఇప్పటికే ప్రధాన హామీలన్నింటినీ పూర్తి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారు ప్రశ్నిస్తే ప్రజలు తిరిగి వారినే ప్రశ్నించే రోజు వస్తుందన్నారు. ఎంపీ ఎన్నికల తర్వాత జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి నాయకుడు, కార్యకర్తకు అవకాశాలు వస్తాయని, అప్పటివరకు కాంగ్రెస్ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని సూచించారు.

బీఆర్ఎస్ పాలనను తిరస్కరించారు..

దశాబ్దకాలంగా ప్రజలకు దూరంగా సాగిన పాలనను వారు తిరస్కరించారని రంగారెడ్డి జెడ్పీ చైర్‌పర్సన్ టి.అనితాహరినాథ్‌రెడ్డి అన్నారు. ప్రజల కష్ట సుఖాలను అర్థం చేసుకుని వారి సమస్యలను తీర్చేలా పాలనా కొనసాగించడం కాంగ్రెస్‌కే సాధ్యం అవుతుందన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ పి.మహేందర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కె.నరేందర్‌ముదిరాజ్, బండ్లగూడ మేయర్ మహేందర్‌గౌడ్, కాంగ్రెస్ మున్సిపాలిటీలు, డివిజన్ల అధ్యక్షులు కె.అశోక్‌యాదవ్, ఎం. జితేందర్, పి.కృష్ణారెడ్డి, ధనుంజయ్, మహ్మద్ ఇస్మాయిల్, శేఖర్‌యాదవ్, నాయకులు చెక్కల ఎల్లయ్య, పాపిరెడ్డి, సాగర్‌గౌడ్, సురేష్‌గౌడ్, సాయిరెడ్డి, ఆంజనేయులు, కిషన్, డి.కిరణ్, సిద్దేశ్వర్, నరేందర్, ఎస్.కిరణ్‌కుమార్, వేణుగౌడ్, వినోద్‌కుమార్, వెంకటేశ్‌తో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య



ఇర్షాద్ ఖాన్ (ఫైల్)

మైలార్‌దేవ్‌పల్లి: ఉరేసుకుని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన ఇర్షాద్ ఖాన్ (21) శాస్త్రీపురం ఓవైసీ హిల్స్ చాంద్ తారా మజీద్ ప్రాంతంలోని తన తాతయ్య ఇంట్లో నాలుగేళ్లుగా ఉంటున్నాడు. కొంత కాలం డీమార్ట్‌లో, తర్వాత బంజారా హిల్స్‌లోని బ్యాగుల కంపెనీలో పని చేశాడు. ప్రస్తుతం ఖాళీగా ఉంటూ సెల్ ఫోన్లో గేమ్స్ ఆడుతున్నాడు. తాతయ్య, అమ్మ కష్టపడుతుంది అని తాను వారికి భారంగా మారనని మనస్తాపం చెంది మంగళవారం మధ్యాహ్నం ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



మైలార్‌దేవ్‌పల్లి: గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాటేదాన్ శివాలయం సమీపంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి మద్యం తాగి రోడ్డుపై నిద్రిస్తున్నాడు. అదే సమయంలో గుర్తు తెలియని వాహనం అతని కాళ్లపై నుంచి వెళ్లింది. దీంతో తీవ్ర రక్తస్రావం కావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికి చేరు కొని క్షతగాత్రుడిని చికిత్స కోసం ఉస్మానియా దవాఖానకు తరలించారు. పరిస్థి తి విషమించి మంగళవారం మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వినియోగదారుడు అవగాహన కలిగి ఉండాలి



నాగార్జున పాఠశాలలో అవగాహన కార్యక్రమం

బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ అధికారి ప్రభాకర్

రాయదుర్గం: వస్తువు నాణ్యత, భద్రత, విశ్వసనీయత అనే అంశాలపై ప్రతి వినియోగదారుడు అవగాహన కలిగి ఉండాలని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ అధికారి (బీఐఎస్) ప్రభాకర్ సూచించారు. రాయదుర్గంలోని నాగార్జున ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులు, టీచర్లు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తే తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారనే నమ్మకంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. వస్తువు కొనేప్పుడు వాటికి సంబంధించిన గుర్తులు, అగ్‌మార్క్ గుర్తులు, లైసెన్స్ వివరాలు, ఇతర అంశాలపై పూర్తి అవగాహనతో వాటిని గమనించి కొనుగోలు చేయాలని సూచించారు. ప్రస్తుతం ప్రతి వాటిలో కల్తీ, డూప్లికేట్ మార్కెట్‌లోకి వస్తున్నాయని వాటిని అరికట్టేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నా, ప్రతి ఒక్కరు కూడా అవగాహన కలిగి ఉంటే విక్రయించడానికి జంకే పరిస్థితి వస్తుందన్నారు.ఈ సందర్భంగా నీళ్ళ బాటిల్‌ను చూపిస్తూ దాని నాణ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నారాయణమ్మ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ రాకేష్ మాట్లాడుతూ మనుష్యులు ఎలా ఉంటారో, నేటి రోబోలు ఎలా పనిచేస్తున్నాయో వాటి తేడాలను ఆయన వివరించారు. జీఐఎల్‌టీ ప్రొఫెసర్ అరుణకుమారి పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు పలు రకాల పోటీలను నిర్వహించి వాటిలో గెలిచిన వారికి నగదు పురస్కారాలను అందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ భరత్ కుమార్, ప్రిన్సిపల్ సుందరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలు పక్కా'

గోల్కొండ: కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను సీఎం రేవంత్‌రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కురాకుల కృష్ణా అన్నారు. మంగళవారం ఆయన కార్వాన్ గుడిమల్కాపూర్ డివిజన్‌లలో ఇంటింటికీ తిరిగి గృహజ్యోతిపై మహిళలను అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి దమ్మున్న నాయకుడని ఆయన ఎప్పుడు కూడా పేదల పక్షపాతి అని ఈ సందర్భంగా కురాకుల కృష్ణా అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులైన వారికి అందుతాయని ఈ విషయంపై ముఖ్యమంత్రి వెనుకడుగు వేయరు అని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో కాంగ్రెస్ అన్ని స్థానాలను క్లీన్‌స్వీప్ చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి

గోల్కొండ: అంగవైకల్య నిర్ధారణ పరీక్షల కోసం వచ్చే వారు తమ పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని గోల్కొండ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ మజహరుల్లా అన్నారు. మంగళవారం గోల్కొండ ఏరియా ఆసుపత్రిలోని సదరం క్యాంప్ జరిగింది. ఈ క్యాంప్‌నకు కొందరు ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేసుకోకుండానే వచ్చారు. అయితే ఆయన వారితో మాట్లాడి సదరం క్యాంప్ ప్రతి మంగళవారం జరుగుతుందని ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేసుకోకపోతే తాముజారీ చేసే ధ్రువపత్రానికి విలువ ఉండదన్నారు. అనంతరం ఆయన ఆర్థోపెడిక్ డాక్టర్, ఫిజిషియన్లతో కలిసి మొత్తం 40 మందికి అంగవైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

సాంస్కృతిక సంగమం



ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అంతర్ కళాశాలల సాంస్కృతిక, సాహిత్య పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. 11 కళాశాలలకు చెందిన 205 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరుస్తున్నారు. మంగళవారం సాంస్కృతిక, నృత్యాలు, పాటలు, నాటికలు, సాహిత్య పోటీలు డిబేట్, దేశభక్తి గీతాలతో పాటు ఇతర పోటీలు నిర్వహించారు.
– ఏజీవర్సిటీ







జీహెచ్‌ఎంసీ కార్మికులకు దుస్తుల పంపిణీ



కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన రామకృష్ణ సేవా సమితి సభ్యులు

మైలార్‌దేవ్‌పల్లి: భగవాన్ శ్రీరామకృష్ణ పరమహంస జయంతి సందర్భంగా పద్మశాలీపురం రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో 43 మంది జీహెచ్‌ఎంసీ సఫాయి, సివరేజ్ కార్మికులకు మంగళవారం దుస్తులు పంపిణీ చేసి సన్మానించారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యుడు బొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ.. గతేడాది నుంచి యేటా జీహెచ్‌ఎంసీ సఫాయి కార్మికులకు సన్మానించి వారికి దుస్తులు పంపిణీ చేస్తున్నామన్నారు. వారు ప్రజలకు ఎన్నో రకాల సేవలు చేస్తున్నారని వారి శ్రమను గుర్తిస్తే మరింత ఉత్సాహంగా పని చేస్తారన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మసున వెంకటేశ్ , గంజి వెంకటేశ్, సేవా సమితి సభ్యులు బొల్లా శ్రీనివాస్, సీహెచ్ శ్రీనివాస్, శివ, శశి, బొల్లా నరేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలి



ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

మణికొండ: విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకోవాలని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజీఐటీ) కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.చంద్రమోహన్ రెడ్డి అన్నారు. కళాశాలలో ఐఈటీఈ స్టూడెంట్ ఫోరం, ఎంజీఐటీ, ఈఎంఎస్ఎల్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన సదస్సు మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభను వెలుగులోకి తెచ్చి ప్రాజెక్టుల రూపకల్పన చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఎలక్ట్రోమాట్రిక్స నానోలాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు ఇచ్చిన శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఎస్‌పీ సింగ్, ప్రొఫెసర్ వెంకట్‌రెడ్డి, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ ఎ. బాలరాజు, స్టూడెంట్ కోఆర్డినేటర్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూముల సర్వే పూర్తి



అన్యాక్రాంతమైన భూమిని పరిశీలిస్తున్న నరేందర్, సంజయ్‌యాదవ్

శంషాబాద్: పట్టణంలోని శ్రీరామచంద్రజీ దేవస్థానానికి చెందిన సర్వేనంబర్ 668 లో చేపట్టిన ఏడీ సర్వే మంగళవారం పూర్తయ్యింది. ఆలయానికి చెందిన 7.18 గుంటల భూమిని గుర్తించారు. కొంత భూమి అన్యాక్రాంతమైందని కాంగ్రెస్, బీజేపీ నేతలు రెండేళ్లుగా అధికారులకు వినతి పత్రాలు అందజేయడంతో పాటు ఆందోళనకు దిగారు. దీంతో సర్వే చేపట్టగా ఆలయం పక్కనే ఉన్న ఓ బిల్డర్‌కు సంబంధించిన కట్టడాల్లో 1200 గజాలు, మరో పక్కన ఉన్న పెట్రోలు పంపులో 4 గుంటల భూమి ఉన్నట్లు తేల్చారు. సర్వే పనులను పీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జల్లపల్లి నరేందర్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు పి. సంజయ్‌యాదవ్ దగ్గరుండి పర్యవేక్షించారు. అన్యాక్రాంతమైన భూమిని వెంటనే ఎండోమెంట్ అధికారులు స్వాధీనం చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఏళ్లుగా తాము చేసిన పోరాటానికి ఫలితం దక్కిందన్నారు.



భక్తిశ్రద్ధలతో తరావీ నమాజ్

గోల్కొండ: రంజాన్ మాసంలోనే ఆచరించే తరావీ నమజాలో ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. రాత్రి 8.30కు ప్రారంభమయ్యే ఈ తరావీ నమాజ్ రాత్రి 11 గంటల వరకు కొనసాగుతుండగా, మసీదులు, షాదీఖానాలు కిటకిటలాడుతున్నాయి. మాసబ్‌ట్యాంక్, మెహిదీపట్నం, గోల్కొండ, టోలిచౌకి తదితర ప్రాంతాల్లో రాత్రి కాగానే ఆధ్యాత్మిక వాతవారణం నెలకొని ఉంటుంది. ఉపవాస దీక్ష విరమించగానే భోజనాలు చేసి మళ్లీ ముస్లింలు తరావీ నమాజ్ కోసం వస్తున్నారు. ఆసిఫ్‌నగర్, గోల్కొండ, టోలిచౌకి తదితర ప్రాంతాల్లో తరావీ జరిగే ప్రాంతాల్లో ముస్లిం మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వయస్సుతో సంబంధం లేకుండా ముస్లింలందరూ తరావీ నమాజ్‌లో పాల్గొనాలని మౌలానా మహ్మద్ రేహాన్ ఖాత్మీ అన్నారు. మంగళవారం షేక్‌పేట్ మసీదులో జరిగిన తరావీ ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తరావీ అంటే ఖురాన్ గ్రంథ పఠనమన్నారు. తరావీ నమాజ్‌కు సారథ్యం వహించే ఇమామ్ దివ్య ఖురాన్ గ్రంథాన్ని చదువుతారన్నారు.

ఆరోగ్యంపై ప్రతిఒక్కరూ దృష్టిపెట్టాలి



గోల్కొండ: వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని ప్రముఖ దంత వైద్యుడు డాక్టర్ హేహసానుద్దీన్ అన్నారు. టోలిచౌకీ ఆడామ్స్ కాలనీలోని ఆయన క్లీనిక్‌లో ఆయన చేస్తున్న సేవలకు పలువురు మజ్లిస్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దంతాలు మన శరీరంలో ప్రధానమైనవని వాటిని ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు. దంతాలపై నిర్లక్ష్యం చేస్తే వాటి రంగు పచ్చగా మారి పుచ్చిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మిర్జా ఎక్బాల్ అహ్మద్, అన్వర్, సయ్యద్ సాదర్ తదితరులున్నారు.